# భారత్ స్పెయిన్ ల మధ్య మూడవ రౌండ్ ఫారిన్ ఆఫీస్ సంప్రదింపులు

మార్చ్ 2, 2015

భారత్ స్పెయిన్ ల మధ్య మూడవ రౌండ్ ఫారిన్ ఆఫీస్ సంప్రదింపులు న్యూ ఢిల్లీ లో మార్చ్ 2, 2015 న జరిగాయి. భారత డెలిగేషన్ కు విదేశాంగ శాఖ లో కార్యదర్శి (పశ్చిమం) శ్రీ నవతేజ్ సింగ్ సార్నా నేతృత్వం వహించగా, స్పానిష్ డెలిగేషన్ కు స్పెయిన్ విదేశాంగ శాఖ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ మిష్టర్ ఇగాంషియో యెబానేజ్ నేతృత్వం వహించారు.

సమావేశములో ద్వైపాక్షిక అంశాలతో పాటు పరస్పర ఆసక్తి కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాలు చర్చించబడ్డాయి. ఇరు పక్షాలు ప్రస్తుతం అమలు లో వున్న ద్వైపాక్షిక అంగీకారాల పురోగతిని సమీక్షించి, కొత్తగా యోచిస్తున్న అంగీకారాలపై చర్చించారు. ఫిబ్రవరి మొదటి వారములో జరిగిన స్పానిష్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ ఫర్ కామర్స్ పర్యటన, ఇప్పుడు జరుగుతున్న ఫారిన్ ఆఫీస్ సంప్రదింపులు, వారం చివరలో జరగనున్న స్పానిష్ డిఫెన్స్ మంత్రి పర్యటన మరియు ఏప్రిల్ 2015 లో జరగనున్న స్పానిష్ విదేశాంగ మంత్రి పర్యటనలతో ద్వైపాక్షిక బంధాలలో పెరిగిన క్రియకలపాలను ఇరు పక్షాలు గమనించాయి.

2016 వ సంవత్సరము లో రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 60 సంవత్సరములు నిండుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని, ఉన్నత స్థాయి పర్యటనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వాణిజ్య భేటీలు వగైరాల ద్వారా ద్వైపాక్షిక సహకారాన్ని మరింత ఎత్తుకు తీసుకువెళ్లాలని ఇరు పక్షాలు అంగీకరించాయి.

న్యూ ఢిల్లీ

మార్చ్ 2, 2015